GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 31-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

మేడిపల్లి,జనవరి 30: రాత్రివేళల్లో ఇళ్లలో చోరీలు చేస్తూ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను, గోల్డ్ రిసీవర్‌ను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మల్కాజిగిరి డీసీపీ సురేశ్ కుమార్ వివరాలు వెల్లడించారు. యూపీ,ఢిల్లీకి చెందిన మహాదేవ్ ఝూ, పవన్‌గుప్తా, మంగళ్‌సింగ్, సీరామ్ సావ్‌బీరేంద్ర మేడిపల్లి , చెంగిచెర్ల ప్రాంతంలో రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న నివాస గృహాల్లో తాళాలు పగుల గొట్టి బంగారు ఆభరణాలు,ఇతర విలువైన వస్తువులను దొంగిలిస్తూ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సాంకేతిక ఆధారాలు, సీసీ టీవీ ఫుటేజ్‌తో నిందితులను పట్టుకున్నట్లు డీసీపీ తెలిపారు.





## కాంగ్రెస్, సీపీఐ
# ఎవరికి వారే..
### మొత్తం 60 డివిజన్లలో సీపీఐ అభ్యర్థుల నామినేషన్లు

- ఉమ్మడి ఖమ్మంలో సీపీఎంతో కాంగ్రెస్ దోస్తీ
- అన్ని చోట్లా కొత్త మిత్రుడితో కలిసి పోటీ
- వైరాలో భట్టి, పొంగులేటి వర్గాల పోటాపోటీ నామినేషన్లు

2లో

అసెంబ్లీ ఎన్నికల నుంచి మిత్రపక్షాలుగా కొనసాగుతున్న కాంగ్రెస్, సీపీఐలు.. మునిసిపల్ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా మారాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రాతినిధ్యం వహిస్తున్న భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఈ పార్టీల మధ్య పొత్తు కుదరకపోవటంతో ఇతర చోట్ల కూడా ఎవరికి వారే నామినేషన్లు వేశారు.

# నామినేషన్ల వెల్లువ..
## ముగిసిన మున్సిపల్ నామినేషన్ల స్వీకరణ

ఉమ్మడి జిల్లాలో 4,254 నామినేషన్ల స్వీకరణ
నేడు పరిశీలన, 3 వరకు ఉపసంహరణకు గడువు



2లో

# సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్)** : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎన్నికల సందర్భంగా జరుగుతున్న శుక్రవారం పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఏర్పాటు చేసిన 265 పోలింగ్ కేంద్రాలకు గాను 265 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది రిజర్వ్ పి. ఓ.లు, 265 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది ఎ.పి.ఓ.లు, 795 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 159 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ కేంద్రాలకు గాను 36 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది రిజర్వ్ పి. ఓ.లు, 36 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది ఎ.పి.ఓ.లు, 108 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 22 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో ఏర్పాటు చేసిన 45 పోలింగ్ కేంద్రాలకు గాను 45 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది రిజర్వ్ పి. ఓ.లు, 45 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది ఎ.పి.ఓ.లు, 135 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 27 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాలకు గాను 30 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది రిజర్వ్ పి. ఓ.లు, 30 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది ఎ.పి.ఓ.లు, 90 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 18 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.

# నామినేషన్ల వెల్లువ..

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్)** మున్సిపల్ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టానికి తెరపడింది. ఈ నెల 28న మొదలైన నామినేషన్ల స్వీకరణ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చివరి రోజు పెద్దసంఖ్యలో నామినేషన్లు వేశారు. మూడు రోజుల పాటు 4,254 నామినేషన్లు రాగా.. నల్లగొండ జిల్లా లో 1,796, సూర్యాపేట జిల్లాలో 1,617, యాదాద్రి జిల్లాలో 841 నామినేషన్లు వచ్చాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు ర్యాలీలుగా తరలివచ్చారు. కార్యకర్తలు, అభిమానులతో నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద కిక్కిరిసిపోయాయి. శు క్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఆర్ఎస్‌తో పాటు అధికార కాంగ్రెస్, బీజేపీ, ఇతరులు నామినేషన్లు వేశారు. నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడు, భువనగిరి లాంటి పెద్ద మున్సిపాలిటీల్లో నిర్ణీత సమయం 5 గంటల వరకే నామినేషన్ కేంద్రంలోకి అడుగుపెట్టిన వారికి కూపన్లు ఇచ్చి క్యూలైన్లలో నిలబెట్టారు.

దీంతో రాత్రి 8 గంటల వరకూ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శనివారం నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నా రు. పరిశీలనలో తిరస్కరణకు గురైన వాటికి అభ్యంతరాలుంటే ఆదివారం ఫిర్యాదు స్వీకరిస్తారు. సోమవారం ఫిర్యాదులను పరిష్కరిస్తారు. వచ్చే నెల 3న ఉపసంహరణకు తుదిగడువు. అదే రోజు వార్డుల వారీగా అభ్యర్థుల తుది జాబితా ప్రచురిస్తారు. ప్రధాన పార్టీల అభ్యర్థులుగా గుర్తించాలంటే భీఫాం సమర్పణకూ ఇదే చివరి రోజు. భీఫారం సమర్పిస్తేనే అభ్యర్థులకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన గుర్తులు ఇస్తారు. లేదంటే స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణిస్తూ ఇతర గుర్తులు కేటాయిస్తారు. ఉపసంహరణ తర్వా త పూర్తి స్థాయిలో ప్రచారం ఊపందుకోనుం ది. నేతలంతా ప్రచారంలోకి దిగనున్నారు.

**నల్లగొండ కార్పొరేషన్‌లో..**

నల్లగొండ కార్పొరేషన్‌లో 48 డివిజన్లకు 582 నామినేషన్లు దాఖలు కాగా.. కాంగ్రెస్ 143, బీఆర్ఎస్ 134, బీజేపీ 123, ఇతరులు 182 మంది నామినేషన్ వేశారు. మిర్యాలగూడలో 48 వార్డులకు 507 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 213, బీఆర్ఎస్ 139, బీజేపీ 56, ఇతరులు 99, చిట్యాలలో 12 వార్డులకు 106 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 34, బీఆర్ఎస్ 33, బీజేపీ 15, ఇతరులు 24, నందికొండలో 12 వార్డులకు 95 నామినేషన్లు దాఖలు కాగా.. కాంగ్రెస్ 30, బీఆర్ఎస్ 37, బీజేపీ 12, ఇతరులు 16, దేవరకొండలో 20 వార్డులకు 254 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 105, బీఆర్ఎస్ 64, బీజేపీ 50, ఇతరులు 35, చండూరులో 12 వార్డులకు 117 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 45, బీఆర్ఎస్ 26, బీజేపీ 20, ఇతరులు 26, హాలియాలో 12 వార్డులకు 135 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 61, బీఆర్ఎస్ 40, బీజేపీ 11, ఇతరులు 23 మంది నామినేషన్ వేశారు.

**సూర్యాపేట మున్సిపాలిటీలో..**

సూర్యాపేటలో 48 వార్డులకు 741 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 249, బీఆర్ఎస్ 189, బీజేపీ 83, ఇతరులు 220, కోదాడలో 333 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 152, బీఆర్ఎస్ 73, బీజేపీ 28, ఇతరులు 80, తిర్మలగిరిలో 15 వార్డులకు 160 నామినేషన్లు దాఖలు కాగా.. కాంగ్రెస్ 73, బీఆర్ఎస్ 39, బీజేపీ 24, ఇతరులు 24, నేరడుచర్లలో 15 వార్డులకు 90 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 33, బీఆర్ఎస్ 19, బీజేపీ 18, ఇతరులు 20, హుజూర్‌నగర్‌లో 28 వార్డులకు 293 రాగా.. కాంగ్రెస్ 121, బీఆర్ఎస్ 68, బీజేపీ 31, ఇతరులు 73 మంది నామినేషన్లు వేశారు.

**భువనగిరి మున్సిపాలిటీలో..**

భువనగిరి మున్సిపాలిటీలో 35 వార్డులకు 305 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 91, బీఆర్ఎస్ 82, బీజేపీ 77, ఇతరులు 55, ఆలేరులో 12 వార్డులకు 77 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 23, బీఆర్ఎస్ 26, బీజేపీ 19, ఇతరులు 9, యాదగిరిగుట్టలో 12 వార్డులకు 77 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 23, బీఆర్ఎస్ 25, బీజేపీ 14, ఇతరులు 15, మోత్కూరులో 12 వార్డులకు 107 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 38, బీఆర్ఎస్ 23, బీజేపీ 15, ఇతరులు 31, పోచంపల్లిలో 13 వార్డులకు 84 నామినేషన్లు రాగా.. కాంగ్రెస్ 31, బీఆర్ఎస్ 31, బీజేపీ 19, ఇతరులు 3, చౌటుప్పల్‌లో 20 వార్డులకు 191 నామినేషన్లు దాఖలు కాగా.. కాంగ్రెస్ 65, బీఆర్ఎస్ 50, బీజేపీ 41, సీపీఎం 10, ఇతరులు 25 నామినేషన్లు దాఖలయ్యాయి.

# కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే..

ఖమ్మం, : 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెంలో సీపీఐ 30 డివిజన్లు ఇవ్వాలని కోరగా, కాంగ్రెస్ 20 మాత్రమే ఇచ్చేందుకు సుముఖత వ్యక్తంచేసింది. చివరకు 25 డివిజన్లు అయినా ఇవ్వాలని సీపీఐ కోరినా.. కాంగ్రెస్ ఒప్పుకోలేదు. దీంతో శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావటంతో సీపీఐ అభ్యర్థులు మొత్తం 60 డివిజన్లలోనూ నామినేషన్లు వేశారు. కొందరు టీడీపీ సానుభూతిపరులు కూడా సీపీఐ తరఫున నామినేషన్లు వేసినట్టు తెలిసింది. సీపీఐతో స్నేహం చెడిపోవటంతో కాంగ్రెస్ పార్టీ సీపీఎంతో జట్టు కట్టింది. కొత్తగూడెంలో సీపీఎం రెండుచోట్ల నామినేషన్లు వేసింది. మిగిలిన చోట్ల కాంగ్రెసకు మద్దతిస్తోంది. ఇల్లెందులో కూడా కాంగ్రెస్, సీపీఐ మధ్య దోస్తీ కుదరకపోవడంతో సీపీఐ 6 వార్డుల్లో నామినేషన్లు వేసింది. ఇక్కడ సీపీఎంకు కాంగ్రెస్ ఒక వార్డు కేటాయించింది. అశ్వారావుపేటలో సీపీఎం ఒక వార్డులో.. మిగిలిన చోట్ల కాంగ్రెస్ నామినేషన్లు వేశాయి. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మునిసిపాలిటీలో మొత్తం 32 వార్డులుండగా, సీపీఐ అభ్యర్థులు 15 వార్డుల్లో నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ 32 వార్డుల్లో నామినేషన్లు వేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర మున్సిపాలిటీలో 22 వార్డులుండగా.. పొత్తు కుదరకపోవడంతో సీపీఐ ఐదు చోట్ల, కాంగ్రెస్ అన్నిచోట్లా నామినేషన్లు వేశాయి. వైరా మునిసిపాలిటీలో కాంగ్రెసలోనే భట్టి, పొంగులేటి వర్గాలు పోటాపోటీగా నామినేషన్లు వేశాయి. ఇక్కడ సీపీఐ మూడు వార్డుల్లో రంగంలోకి దిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మునిసిపాలిటీలో సీపీఐ ఒకచోట నామినేషన్ వేసింది. సత్తుపల్లి మునిసిపాలిటీలో కూడా కాంగ్రెస్, సీపీఐ సొంతంగానే పోటీ చేస్తున్నాయి. ఇక్కడ సీపీఐ అభ్యర్థులు రెండుచోట్ల నామినేషన్లు వేశారు. అయితే, నామినేషన్ల ఉపసంహరణ నాటికి చర్చలు ఫలిస్తే కాంగ్రెస్, సీపీఐ మధ్య పొత్తులు పొడిచే అవకాశమూ లేకపోలేదని ఇరు పార్టీల నేతలు అంటున్నారు.

## నామినేషన్ల స్వీకరణలో గడువు సమయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్)** : మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నామినేషన్ల స్వీకరణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సాయంత్రం 5 గంటలకు గేటు మూసివేయాలని, గేటు లోపల ఉన్నవారికి టోకెన్లు అందజేసి వరుస క్రమంలో నామినేషన్లు స్వీకరించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## క్రైమ్ మిర్రర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కృష్ణారావు, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, జనవరి 30 (క్రైమ్ మిర్రర్) :** క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రిక (2026) నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు , బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ వారి కార్యాలయంలో క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రిక ప్రజలకు, రాజకీయ నాయకులకు మధ్య అనుబంధంగా ఉండాలని సూచించారు. నిజాన్ని నిర్భయంగా రాయడానికి వెనుకంజ వేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ యాదవ్, అక్షయ్, సూర్య, ప్రకాష్, దుర్గ, గిరి బిఆర్ఎస్వి యువ నాయకులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో ఎదగాలి... పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 30 (క్రైమ్ మిర్రర్) :**ప్రతి ఒక్కరు స్వయం ఉపదితో ఎదగాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి లు తెలిపారు. పాపరాయుడు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమృతం కిచెన్స్ ను వారు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించి నిర్వాహకులు సతీష్ కుమార్ రెడ్డి, కిరణ్మయి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్ రెడ్డి, కనక రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (క్రైమ్ మిర్రర్) :** మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగద్గిరిగుట్టలో... మహాత్ముని వర్ధంతిని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ చివరి బస్ స్టాప్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆశయాలను, ఆయన కోరుకున్న శాంతి ,సామరస్య సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కొడుకుల జైహింద్, బి ఆర్ ఎస్ నాయకులు పాపిరెడ్డి, పాపులు గౌడ్, మెట్ల శ్రీను,నాని, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుఢ్యాన్ని పెంపొందింపజేస్తుంది





**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్**

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (క్రైమ్ మిర్రర్) :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింపజేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. ఈనెల 27, 28 తేదీలలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇందిరా గాంధీ ఎన్ ఎస్ యు ఐ స్పోర్ట్స్ మీట్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన పోటీలలో క్రికెట్ విన్నర్ గా బచ్ పన్ స్కూల్ చింతల్, రన్నర్ గా గౌతమి టెక్నో స్కూల్ ఐడిపిఎల్, కబడ్డీలో బాలురు విన్నర్ గా నార్త్ సిటీ హై స్కూల్ సూరారం, రన్నర్ లిటిల్ ఛాన్స్ స్కూల్ అయోధ్య నగర్, కబడ్డీ బాలికలు విజేతలు సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సూరారం, లిటిల్ ఛాన్స్ స్కూల్ అయోధ్య నగర్, కొక్కో బాలురు, విన్నర్స్ సిరి ఫ్యూచర్ స్కూల్ సూరారం, రన్నర్స్ నార్త్ సిటీ హై స్కూల్ సూరారం, కొక్కో బాలికలు, విన్నర్స్ సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సూరారం, రన్నర్స్ త్రివేణి టాలెంట్ స్కూల్ చింతల్, ప్రతి సంవత్సరం ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో క్రీడాలు నిర్వహిస్తున్న గొల్ల జాన్ కళాశాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మేధావులు పలు రాజకీయ నాయకులు అభినందించారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**కుత్బుల్లాపూర్, జనవరి 30 (క్రైమ్ మిర్రర్) :**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్‌లో పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దదేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డా॥ . ఆ.బి.జె.జేమ్స్, డివిజన్ అద్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్.పండరి రావు, సొమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి.శివకుమార్, ఎం.డి .లాయక్,



ఎం.డి.జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప , రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి.నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ , పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి.దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర త్రిశక్తి క్షేత్రం కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రం 12 వ వార్షిక కుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా 8 వ రోజు శుక్రవారం త్రిశక్తి అమ్మవార్లకు 1008 మంది మహిళలతో సహస్ర (1008)కలశాలతో వలిగొండ రామాలయం నుంచి త్రిశక్తి దేవాలయం వరకు దేదిప్యమానంగ శోభాయాత్రగ వచ్చి వారు తెచ్చిన కలశాలతోని అమ్మవార్లకు అంగరంగ వైభవంగా అభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన త్రిశక్తి దేవాలయం నిర్వాహకులు కమలాకర్ శర్మ, గోపాలకృష్ణ, అనురాధ,మనోహరి, శ్రీనివాసులు, పండితులు,





దత్తాత్రేయ శర్మ,రాకేష్ శర్మ,లోకనాథ్ శర్మ, శ్రీపాద శర్మలకు మరియు భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భారతి సిమెంట్ ఆఫీసర్ రజినీకాంత్ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి,ఉప సర్పంచ్ మల్గామాధవి,కుంభం విద్యాసాగర్ రెడ్డి, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, చీకటిమల్ల హరిబాబు, బచ్చు శ్రీనివాస్, దేవనక అంజయ్య, బత్తిని సహదేవ్, బత్తిని లింగయ్య, కొండూరు భాస్కర్, చెరుకుశివయ్య,మహిళలు అధిక సంఖ్యలో భక్తులు,పోలీస్ సిబ్బంది,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు,ఆర్యవైశ్య సంఘం నాయకులు, పద్మశాలీ సంఘం నాయకులు,అయ్యప్ప భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్మెన్ శంకర్ ని తొలగించండి

■ఎస్ఈ,డీఈలకు మైతాబ్ ఖాన్ గూడ సర్పంచ్ దుర్గయ్య,గ్రామస్తులు పిర్యాదు..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రైతుల,గ్రామస్తుల విద్యుత్ సమస్య పై స్పందించని విద్యుత్ లైన్ మెన్ శంకర్ ను మా గ్రామం నుండి తొలగించండి అని మైతాభ్ ఖాన్ గూడ సర్పంచ్ దుర్గయ్య,వార్డు సభ్యులు,గ్రామస్తులు రంగారెడ్డి విద్యుత్ ఎస్ఈ,డీఈలకు పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నవాబ్ పేట్ మండలం మైతాభ్ ఖాన్ గూడ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న విద్యుత్ లైన్ మెన్ శంకర్ విద్యుత్ సమస్యల పై ఫోన్ చేసిన స్పందించక పోగా దురుసుగా మాట్లాడుతున్నారని చెప్పారు. విద్యుత్ స్తంభ వద్ద సమస్య ఏర్పడితే స్తంభం పైకి ఎక్కి దిగిన తర్వాత డబ్బులు కావాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. బాధ్యతగల వృత్తిలో ఉండి గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని చెప్పుకొచ్చారు. గ్రామంలో ఈ లైన్మెన్ వల్ల మా గ్రామస్తులు చాల ఇబ్బందులు పడుతున్నారని గతంలోనే మండల స్థాయి అధికారికి పిర్యాదు చేశామని అయినా అతని తీరు మారలేదని అన్నారు. అంతే కాకుండా మాదిరెడ్డిపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య ఏర్పడితే ఎల్సి తీసుకోకుండా పనులు నిర్వహించడంతో వ్యక్తి మృతి చెందడం జరిగిందని ఇలాంటి లైన్మెన్ శంకర్ పై తగు చర్యలు తీసుకొని ఎల్లకొండ సబ్ స్టేషన్ నుంచి తీసివేయాలని విద్యుత్ జిల్లా ఎస్ఈ, డీఈలను కోరుతున్నామని తెలిపారు.

# 17 వ వార్డు సభ్యునిగా తనను వార్డు ప్రజలు మరొకసారి ఆశీర్వదించాలి: కొలిపాక చిరంజీవి

■ ఏఆపద వచ్చినా అందరికీ అందుబాటులో ఉంటా



**పెద్దపెల్లి జిల్లా పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ జనవరి 30 న్యూస్ :** పెద్దపల్లి మున్సిపాలిటీ 17వ వార్డు లో గతంలో నన్ను గెలిపించారని, తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తన వార్డు ప్రజలకు తెలుసునని అన్నారు. 17వ వార్డు అభ్యర్థిగా మీ ముందుకు మరొక్కసారి వస్తున్నానని అభ్యర్థి కొలిపాక చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తనను తన వార్డు ప్రజలు ఆదరించారని, గత ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులలో 95 శాతం పని చేశానని అన్నారు. మిగిలిన ఐదు శాతం కూడా పూర్తి చేస్తానని అన్నారు. తన సొంత నిధులతో కూడా పనులు చేశానని అన్నారు. అందరిని కలుపుకొని ముందుకెళతానని అన్నారు. తన వాడు ప్రజలకు ఏ ఆపద వచ్చినా తాను అందుబాటులో ఉంటానని అన్నారు. తాను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నానని సింహం గుర్తుపై ఓటు వేసి తను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. మున్సిపల్ ఎన్నికలలో 17వ వార్డులో తాను ఎన్నికల బరిలో ఉన్నానని, వార్డు ప్రజలు మరొకసారి తనను ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వారు వార్డు ప్రజలను కోరారు.

# 6వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా వెన్నం సుజాత - రవీందర్ నామినేషన్ దాఖలు



**పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ జనవరి 30 న్యూస్:** పెద్దపల్లి మున్సిపాలిటి 6వ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థిగా వెన్నం సుజాత - రవీందర్ మీ ముందుకు వస్తున్నారు. ఈ మేరకు ఆమె గురువారం మొదటి సెట్, శుక్రవారం చివరి రోజు కావడంతో మరొక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అందరిని కలుపుకుపోతానని, 6వ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనను ఆశీర్వదించాలని 6వ వార్డు ప్రజలను కోరారు.

# 33వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా చొప్పరి లక్ష్మి నామినేషన్ దాఖలు

■తండ్రి సేవలు కొనసాగిస్తా, ఆశయాలు నెరవేరుస్తా: అభ్యర్థి చొప్పరి లక్ష్మి

**పెద్దపెల్లి జిల్లా పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ జనవరి 30 న్యూస్ :**పెద్దపల్లి మున్సిపాలిటి 33వ వార్డు లో బిఆర్ఎస్ అభ్యర్థిగా చొప్పరి లక్ష్మి మీ ముందుకు వస్తున్నారు. ఈ మేరకు ఆమె బుధవారం మొదటి సెట్, శుక్రవారం చివరి రోజు కావడంతో మరొక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పెద్దపల్లి హ్యాట్రిక్ సర్పంచ్ దేవనంది ధర్మయ్య కూతురు లక్ష్మి దీ=గా అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, తనను ఆశీర్వదించాలని 33 వ వార్డు ప్రజలను కోరారు. తమ తండ్రి ప్రజల కోసమే బ్రతికాడని, తమ తండ్రి సేవలు కొనసాగించడానికి, ఆశయాలు ముందుకు తీసుకువెళాతానని ఈ సందర్భంగా





# బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి

■మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ■ మార్కెట్ యార్డ్ ను సందర్శించి

■ట్రేడర్లు,కమిషన్ ఏజెంట్ల, మిల్లర్ల బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని అడిగారు

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి మండలం చిట్యాల దగ్గర ఉన్న మార్కెట్ యార్డ్ మార్కెట్ లో సందర్శించి వేరుసెనగ ధాన్యరాశులను పరిశీలించి దిగుబడి,మద్దతు ధర ఎలా ఉంది అని మహిళా రైతులతో అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులు ఈ సంవత్సరం దిగుబడి పెరిగిందని మద్దతు ధర కూడా సంతృప్తికరంగా వచ్చిందని మీ హాయంలో పుష్కలమైన సాగునీళ్ళు రావడం వల్లే సాధ్యం అయిందని తెలిపారు హమాలీ,దడవాయి,చాట కూలీలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రేడర్లతో సమావేశమై పలు విషయాలు చర్చించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ట్రేడర్స్,కమిషన్ ఏజెంట్ల, మిల్లర్ల, హమాలీ, దడవాయి చాట కూలీల,రైతులను తమ,తమ వార్డులో ఉన్న బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు సానుకూలంగా స్పందించిన వాళ్లు తమరి హయాములో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని కచ్చితంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు అనంతరం వేద పండితులు దంపతులకు వేద ఆశీర్వాదాలు అందించారు అనంతరం భక్తులతో కలిసి వారు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు మహిళలు, యువకులు పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన ఏర్పుల పరమేష్



చిట్యాల మున్సిపాలిటీ లోని మున్సిపల్ ఎలక్షన్ లో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా ఏర్పుల పరమేష్ నామినేషన్ దాఖలు చేశారు ఈ నామినేషన్ ర్యాలీలో ఇంచార్జ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, పాటి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా మున్సిపాలిటీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య
- ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి 30:** ఖమ్మం జిల్లాలో ఐదు మున్సిపాలిటీలో మహిళలే ప్రధాన భూమిక పోషిస్తున్నారు కాబట్టి అందులో భాగంగా మహిళా కాంగ్రెస్ కూడా పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ మహిళలన్ని రంగాల్లో ముందు ఉంటున్నారు అదేవిధంగా ఈ మున్సిపల్ ఎలక్షన్స్ లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించుకునే దాంట్లో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలి అభ్యర్థుని గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ వివిధ హోదాల్లో ఉన్న నాయకురాలు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర త్రిశక్తి క్షేత్రం కుంబాభిషేక మహోత్సవంలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ హరిహర త్రిశక్తి క్షేత్రంలోని కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మహాంకాళి, మహాలక్ష్మి,మహా సరస్వతి అమ్మవారలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ వారి కుటుంబ సభ్యులు.అనంతరం త్రిశక్తి అమ్మవారల ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారల అనుగ్రహం మాపై మా కుటుంబ సభ్యులపై, జిల్లా ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మ వారలను కోరుకున్నారు.

# ఆట్టహాసంగా 1వ వార్డు అభ్యర్థి తూముల శ్యామల మహేష్ నామినేషన్ ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో

**పెద్దపల్లి జిల్లాపెద్దపల్లి /(క్రైమ్ మిర్రర్) జనవరి 30: న్యూస్:** పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికల వేళ 1వ వార్డు (బంధంపల్లి)లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తూముల శ్యామల మహేష్ శుక్రవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు వార్డులో నిర్వహించిన భారీ ర్యాలీ బలప్రదర్శనను తలపించింది. డప్పు చప్పుళ్లు, కార్యకర్తల నినాదాలతో బంధంపల్లి వీధులు మారుమోగాయి. భారీ జన సమీకరణ: నామినేషన్ పర్వంలో కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్యామల మహేష్‌కు బ్రహ్మరథం పట్టారు. రెండేళ్ల అభివృద్ధి మంత్రం: గత రెండేళ్లలో వార్డులో చేసిన అభివృద్ధే తన గెలుపు బాట అని శ్యామల మహేష్ ధీమా వ్యక్తం చేశారు. పక్కా ఇళ్లు & రోడ్లు: అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, వార్డులో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం వంటి కీలక పనులు పూర్తి చేశానని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అండ: పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ



రమణారావు సంపూర్ణ సహకారంతో వార్డును మోడల్ వార్డుగా మారుస్తానని హామీ ఇచ్చారు. ప్రజల మద్దతు: ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజాసేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు.

# ఓటు పొందడం హక్కు వినియోగించుకోవడం బాధ్యత

**క్రైమ్ మిర్రర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల వేదికగా ఓటర్ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మేర యువభారత్ మరియు పి.యూ.ఎన్ జాగృతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఓటర్లకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల డిప్యూటీ తహసిల్దార్ ఎం.రాజేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం.రాజేశ్వరరావు మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యత అని గుర్తు చేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకున్నట్లయితే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లను ఇటీవల మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్న వారిని అభినందించారు. భారత ప్రభుత్వం ఓటు నమోదును ఇప్పుడు సరళమైనటువంటి మార్గంలో ఆన్లైన్ విధానంలో ఎక్కడి నుంచైనా ఫామ్ నెంబర్ 6 వినియోగించి ఓటు హక్కును పొందవచ్చని




తెలియజేశారు. అలాగే సంవత్సరానికి మూడు పర్యాయాలు ఓటు నమోదును లేదా మార్పును చేసుకునే అవకాశాన్ని కల్పించారాని తెలియజేశారు. అనంతరం అవగాహన ర్యాలీ తో పాటు ఓటు లోగో ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి యువజన సంఘాల సమితి అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ సహాయ కార్యదర్శి గోగుల చంద్రశేఖర్ జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ షారూక్ ఇమ్రాన్, షేక్ హనీఫ్, అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా.

- మంజుల రామకృష్ణ యాదవ్



**క్రైమ్ మిర్రర్ వనపర్తి ప్రతినిధి:** కొత్తకోట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో కౌన్సిలర్ గా గెలిపించినట్లైతే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 5వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంజుల రామకృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్తకోట ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కౌంటర్లో తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఐదవ వార్డులో అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు. రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పెన్షన్లు వంటి అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో చేస్తానని అన్నారు. అంతేకాకుండా 5వ వార్డు ప్రజలు అందరూ నన్ను సేవకురాలిగా భావించాలని, అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మీ అందరి సమస్యలు పరిష్కరించి అందుబాటులో ఉండి సేవ చేసే అవకాశం వచ్చినందున నన్ను ఆశీర్వదించి గెలిపిస్తారన్న ధీమాను అభ్యర్థి మంజుల రామకృష్ణ యాదవ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతలపల్లి బాబు రెడ్డి.రాములు యాదవ్.తిరుపతి యాదవ్. గోపి. తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి..

- నవాబ్ పేట్ మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని నవాబ్ పేట్ మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్ అన్నారు.శు క్రవారం మీనేపల్లి కలాన్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న బలిశ్వర్ రావు పదవీ విరమణ అభినందన సభలో నవాబ్ పేట్ మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్ పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన శ్రీనివాస్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు.విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల, తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు

- మార్తాడు గ్రమంలో పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మిక తనిఖీ చేసిన పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ భూపాల్ రెడ్డి
- పాడి పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



**గార్లదిన్నె, జనవరి 30(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పశు ఆరోగ్య శిబిరాలను తనిఖీ చేయడానికి పశుసంవర్ధక శాఖ హెడ్ ఆఫీస్ విజయవాడ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె భూపాల్ రెడ్డి శుక్రవారం అనంతపురం జిల్లాలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో జరుగుతున్న పశు ఆరోగ్య శిబిరం ను తనిఖీ చేయడం జరిగింది. గ్రామం వెలుపల ఎక్కడో అడవిలో ఉన్న గొర్రె మందలను సైతం వీక్షించడానికి డాక్టర్ కె భూపాల్ రెడ్డి ఎటువంటి ఇబ్బంది పడకుండా ఓపికతో సందర్శించడం జరిగినది. అక్కడ గొర్రెల మందల యొక్క గొర్రెల కాపరులతో మాట్లాడి గొర్రెల యొక్క ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకోవడం జరిగినది. తర్వాత పశు ఆరోగ్య శిబిరాల సందర్భంగా గొర్రెల సంరక్షణార్ధం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నటువంటి మందులను, టీకాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని గొర్రెల కాపరులకు సూచించడం జరిగినది. తర్వాత ఆ గ్రామములో పెరటి కోళ్లకు ముందు జాగ్రత్తగా కొక్కెర తెగులు లాంటి వ్యాధులు రాకుండా వేస్తున్నటువంటి టీకాలను పర్యవేక్షించడం జరిగినది. తరువాత గ్రామంలోని పాడి పశువులకు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు తాపుతున్నటువంటి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో అయిన మాట్లాడుతూ.. పశు ఆరోగ్య శిబిరాల సందర్భంగా ప్రభుత్వం పాడి పశువుల లన్నింటికీ ఉచితంగా నట్టల నివారణ మందులు ఇస్తున్నదని, ఈ మందులు మీ పాడి పశువులకు, దూడలకు వినియోగించుకోవడం వలన వాటి శరీరంలో ఉన్నటువంటి పరాన్న జీవు లైనటువంటి ఏలిక పాములు, జలగలు, బద్దె పురుగులు వీటి భారి నుండి పశువును రక్షించుకొని తద్వారా అధిక పాల దిగుబడి పొందేటువంటి అవకాశం ఉందని, అంతేకాక ఇటువంటి మందులు తాపడం వలన దూడలలో మరణ శాతాన్ని నివారించుకొనవచ్చునని రైతులకు తెలియజేయడం జరిగినది. అంతేకాకుండా ఆ గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి 12 జబ్బు బారిన పడినటువంటి పశువులకు ఉచితంగా వైద్యం అందించడం జరిగినది, తర్వాత 2 ఎదలో ఉన్నటువంటి పశువులకు లింగ నిర్ధారిత వీర్య ధారణ చేయడం జరిగినది. 20 పశువులకు చూడి పరీక్షలు నిర్వహిచారు.

గ్రామంలోని 3450 గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగినది మరియు గ్రామంలోని 475 పశువులకు, 107 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో డై డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి , జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, కార్యనిర్వహణాధికారి డాక్టర్ వెంకటేష్ , సింగనమల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం,మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ మైథిలి, రాఘవి, భరత్, రామాంజనేయులు, నాగరాజు, స్వరూప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

- నవాబ్ పేట్ ఎంపీడీఓ అనురాధ,తహసీల్దార్ బుచ్చయ్య..
- మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభించిన అధికారులు,సర్పంచ్ నర్సింహా రెడ్డి.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాకుండా జీవితం నేర్పే గొప్ప పాఠశాలలాంటివని నవాబ్ పేట్ ఎంపీడీఓ అనురాధ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల విద్యాధికారి అబ్దుల్రహమాన్ ఆధ్వర్యంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓఅనురాధ, తహసీల్దార్ బుచ్చయ్య,స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి పాల్గొని సీఎం కప్ క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అనురాధ, తహసీల్దార్బుచ్చయ్య, సర్పంచ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడా ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని చెప్పారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ లక్ష్య సాధన దిశగా సాగాలన్నారు. మైదానంలో కనబరిచే పట్టుదల జీవితంలో ఎదురయ్యే సవా ళ్లను ఎదుర్కోవడానికి తోడ్పడుతుందని అన్నా రు. యువత శక్తి సరైన దిశలో సాగినప్పుడే దేశ అభివృద్ధి నిలకడగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశం,ఉపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# 5 ఎకరాలు కబ్జాకు గురికాకముందే హద్దులు చూపించండి.

- తహసీల్దార్ బుచ్చయ్యకు గంగ్యాడ ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కబ్జాకు గురయ్యే అవకాశం ఉన్న భూమికి హద్దులు నిర్ణహించాలని గంగ్యాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తహసీల్దార్ కి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం గంగ్యాడ గ్రామంలో 174 సర్వే నెంబర్ లో 5 ఎకరాలు భూమిని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కేటాయించారు. కానీ ఆ భూమికి హద్దులు లేవు కాబ్బటి ఈ పాఠశాల భూమి అన్యక్రాతం (కబ్జా )కు గురైయే అవకాశం ఉన్నందున నవాబుపేట తహసీల్దార్ ముందస్తు చర్యలు తీసుకొని ఐదు ఎకరాల భూమిని సర్వే చేయించి సరిహద్దులు నిర్ణయించవలసిందిగా గంగ్యాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తహసీల్దార్ బుచ్చయ్యకు వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం....



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్‌లోని 100 ఫీట్ రోడ్‌లో ఉన్న ప్రమాదాలకు గురయ్యే ప్రాంతంలో శుక్రవారం రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ గుడ్ సమారిటన్ పథకం గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఏడీసీపీ జి. హన్మంతరావు, ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి గుడ్ సమారిటన్ పథకం కింద రూ. 5వేల నగదు బహుమతి, చట్టపరమైన రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# మండల కేంద్రంలో సీఎం కప్ 2025 ఆటల పోటీలు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సిఎం కప్ 2025 ఆటల పోటీల కార్యక్రమంలో తహసిల్దార్ జి దశరథ, ఎంపీడీవో జలందర్ రెడ్డి,సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు,క్రీడా శాఖ కార్యదర్శి చండీ,పీటీలు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. వలిగొండ టేకులసోమారం కబడ్డీ జట్టులో ఎంపీడీవో జలందర్ రెడ్డి, సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డిలు ఇరువైపులా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలందర్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడాకారులు అందరూ ఉత్సాహంతో ఆడాలని,పల్లెలనుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సిఎం కప్ ఆటల పోటీలు క్రీడాకారులను గుర్తించటంలో,ఆ స్థాయికి తీర్చిదిద్దటంలో తోడ్పడుతుందని తెలపారు. విధ్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడ రాణించాలని అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి మంచి గుర్తింపు తేవాలని కోరారు.



# యలమంచి ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సామాజిక మార్పు దిశగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ అంకితభావం తో సామాజిక సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిరంతర ప్రజాసేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో కీలక పాత్ర పోషిస్తూ తన అంకితభావాన్ని మరోసారి చాటింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉదయ్ కిరణ్ జన్మదిన సందర్బంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రజానీకం వారి ట్రస్ట్ నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పల్లె నుంచి పట్టణ స్థాయి వరకు సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ సభ్యులు శ్రీ గోకినపల్లి రమేష్ ట్రస్ట్ చేపడుతున్న విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మియాపూర్ డివిజన్ పరిధిలో చలివేంద్రాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, జియోమెట్రీ బాక్సుల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో ఫలాల పంపిణీ, అనాథాశ్రమాల్లో అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు (మెగా మెడికల్ క్యాంపులు) ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, మందులు, డయాగ్నస్టిక్ సేవలు, ఉచిత కంటి పరీక్ష శిబిరాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు. అలాగే వికలాంగ పిల్లలకు సహాయ కార్యక్రమాలు, వికలాంగులకు ఆహారం మరియు పుస్తకాల పంపిణీ, పేద కుటుంబాలకు బెడ్‌షీట్‌ల పంపిణీ, విద్యార్థులకు ఆర్థిక సహాయం, యువత క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా అవార్డులు, క్రీడా సామగ్రి పంపిణీ, మహిళా దినోత్సవ వేడుకలు, సామాజిక అవగాహన కోసం క్యాలెండర్ పంపిణీ, జిహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి ఆహార పంపిణీ, వేసవి కాల ఉపశమన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను యలమంచి ఉదయ్ కిరణ్ కి సేవా రత్న నేషనల్ అవార్డు, సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ అందించిన బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయని ఈ సందర్భంగా తెలిపారు. సామాజిక సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో కూడా ట్రస్ట్ సభ్యులు చురుకుగా పాల్గొంటున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేస్తూ, సంస్థాగత నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న యలమంచి ఉదయ్ కిరణ్ సేవలను కొనియాడారు. మియాపూర్ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కామినేని వాసు, కే.వి. రావు, రాహుల్, కృష్ణ, గోకినపల్లి రమేష్, వంశీ, ప్రవీణ్, సాయి, రత్నచారి, వినోద్, వినయ్, సాయి నిఖిల్, రాజేష్, శివ, ఢిల్లీ సాయి, గోపీ, ప్రసాద్, రాజు, గురువు, దేవేందర్, నాని, దినేష్ గౌడ్, కార్తిక్, కేశవ రావు, మూర్తి గారు, శ్రీకాంత్, సరార్, నరేష్, స్వామి, అనిల్, భాస్కర్, నాయుడు, సత్య, పండు, విశాల్, సాయి, వాసు, శంకర్, సుబ్బారాయుడు, గోపీనాథ్, సుబ్బారెడ్డి, రత్నాకర్, వెంకటేశ్వర రావు, వీరభద్ర రావు, వెంకట్ నాయుడు, నవీన్, బలమురళి, శ్రీనివాస్, చిరంజీవి, సతీష్, సుబ్బు, ధర్మ, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్, శ్రీకాంత్ కొమ్మినేని, రవి, హనుమంత్, గీత గారి, రామ, కోటేశ్వర రావు, శివాజీ, బుచ్చిబాబు, వంశీ కృష్ణ, సర్దార్, హరి, అరవింద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణను ఎదుర్కొనే ధైర్యం లేకే విమర్శలు

**చట్టం తన పని తాను చేసుకుపోతుంది : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు సిట్ అధికారుల నోటీసులపై ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని బిఆర్ఎస్ నేతల ఆరోపణలపై ఇది చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఇందులో ఎటువంటి రాజకీయ కక్ష సాధింపు లేదని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన ఆరోపణలపై విచారణ జరుగుతుంటే, దానికి రాజకీయ కక్ష అని రంగు పూయడం అంటే తప్పును కప్పిపుచ్చుకోవడమేనని, పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవస్థలను తమకు అనుకూలంగా ఎలా వాడారో అందరికీ తెలుసునని, ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన ఆరోపణలపై విచారణ జరుగుతుంటే, దానికి రాజకీయ కక్ష అని అంటే తప్పును కప్పిపుచ్చుకోవడమేనని, కేసీఆర్ నిజంగా నిర్దోషి అయితే నోటీసులకు సమాధానం ఇచ్చి క్లీన్ చిట్‌తో బయటకు రావాలని, దర్యాప్తు సంస్థలు నోటీసులు ఇస్తే అది చరిత్ర హీనం ఎలా అవుతుందని, అది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, సింగరేణిలో జరిగిన అవినీతి గురించి ప్రజల దృష్టి మళ్లించడానికే ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని తెచ్చారని విమర్శించడం విడ్డూరంగా ఉందని, ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన నేరం, అది సింగరేణి కంటే తక్కువదేమీ కాదని, విచారణను ఎదుర్కోవడానికి ధైర్యం లేకనే ఇలాంటి పాత పద్ధతి విమర్శలు చేస్తున్నట్లు కనిపిస్తోందని, అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం సబితా ఇంద్రారెడ్డికి అలవాటేనని రాఘవేందర్ రెడ్డి తెలిపారు

# స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ముజఫర్ అహ్మద్ నగర్ లో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నైపుణ్య డాక్టర్స్ రోగనిర్ధారణలు రక్త పరీక్షలు, కంటి, దంత వివిధ సమస్యలపై పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎముకల నైపుణ్య డాక్టర్, ప్రసూతి నైపుణ్య డాక్టర్స్, కంటి, పంటి వైద్య నిపుణులు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్స్ సమస్త ప్రతినిధులు ఎంసిపిఐయు గ్రేటర్ హైదరాబాద్ సహాయకార్యదర్శి తుడుం అనిల్ కుమార్ బస్తీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఆరోగ్య మిత్రల సమస్యల పరిష్కారం

**మంత్రి దామోదర రాజనర్సింహకు ఉద్యోగ సంఘం కృతజ్ఞతలు.**



**మల్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రల చిరకాల వాంఛలను నెరవేర్చి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన రాష్ట్ర వైద్యఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో, యూనియన్ నాయకులు ఆయనను కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 18న ఆరోగ్య మిత్రలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేపట్టిన సమ్మె సందర్భంగా, మంత్రి ఇచ్చిన హామీ మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్య మిత్రలకు డిఇఓ క్యాడర్ స్ట్రెంత్ కల్పిస్తూ, ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించడం, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయడం, సాధారణ సెలవులు మంజూరు చేయడం వంటి, కీలక నిర్ణయాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గిరి యాదయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో ఆరోగ్య మిత్రలను ఆరోగ్యశ్రీ ట్రస్టు సొంత ఉద్యోగులుగా గుర్తించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మంత్రికి విన్నవించారు. అలాగే విధి నిర్వహణలో ఉండి మరణించిన, ఆరోగ్య మిత్రల కుటుంబాలకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల అధ్యక్షులు రత్నం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో చత్తీస్గర్ద్ రాష్ట్రం వారు నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ కి సందర్శకులనుండి మంచి స్పందన వస్తుంది. ఆర్టిఫిషల్ జ్యువలరీ, మెటల్ జ్యువలరీ, మూరల పెయింటింగ్ జ్యువలరీ, టెర్రకోట జ్యువలరీ, గోండ్ పెయింటింగ్ , డ్రెస్ మెటీరియల్స్, చీరలు మరెన్నో అందుబాటులో ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కథక్ మరియు కూచిపూడి నృత్యాలు అలరించాయి. శ్రీమతి యోగిని శిష్య బృందం కథక్ నృత్య ప్రదర్శనలో గణేష్ వందన, కృష్ణ భజన, దుర్గ దేవి, స్తుతి, తరణ, త్రివత్, తుమరి, సర్గం, కృష్ణ వంద అంశాలను షనాయా, అనన్య, సాయిని, అన్వి, శాన్వి, రూపాలు, సుచిస్మితా, భవ్య, మిహిక, అనేక, వాణి, ఈషా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి భావన దీప్తి గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకాలు, జతిస్వరం, గణపతి ప్రార్థన, శబ్దం, అన్నయ్య కీర్తనలు, తరంగం , తిల్లాన అంశాలను కళాకారులూ పూర్వి స్కంద, సంజన, రక్షాకరీ, చరిత, అక్షయ లక్ష్మి, సాచి, ప్రియాంక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

